

కర్లపాలెం హైవెండ్ హైస్కూల్‌లో ఉట్టికొట్టే వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

- ఉచిత ప్రయాణంపై హర్షం
- ఉచితంతో మహిళలకు ఆర్థిక భరోసా
- జిల్లాలో రెండు రోజుల్లో 24,000 జీరో టిక్కెట్లు జారీ
- పథకం అమలుపై నారీమణులు నీరాజనాలు
- ఆర్టీసీ బస్టాండ్లు, బస్సుల్లో మహిళల కోలాహలం

రేపల్లె పరిధిలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం





3 జిల్లాలు.. 882 బస్సులు

గుంటూరు జిల్లాలోని ఐదు డిపోల్లో మొత్తం 403 బస్సులు ఉండగా అందులో 302 మహిళలు ఉచితంగా ప్రయాణించే సర్వీసులు ఉన్నాయి. ఇందులో 241 పల్లెవెలుగు బస్సులుండగా, 53 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. ఇక బాపట్ల జిల్లాలో 260 బస్సులకు 220 సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినట్లు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో 439 బస్సులు ఉండగా స్త్రీ శక్తికి అర్హత కలిగిన బస్సులు 360 అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

స్త్రీశక్తికి.. సలాం

ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీశక్తి పథకానికి మహిళల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు హామీ ఇచ్చినట్లుగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం మహిళలు ఎదురు చూస్తున్న క్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా శుక్రవారం నుంచి పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పనులకు వెళ్లే వారు.. గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లే చిరు వ్యాపారులు.. చిరు ఉద్యోగులు.. దుకాణాల్లో పనులకు వెళ్లే వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆర్థికంగా అండగా మారుతోంది. ప్రభుత్వ పథకాలెన్నో మహిళల పేరుతోనే ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మహిళల కోసంగా ప్రత్యేకంగా స్త్రీ శక్తికి శ్రీకారం చుట్టడంపై మహిళా లోకంతో పాటు వివిధ వర్గాలు నీరాజనాలు పలుకుతున్నాయి. శుక్రవారం సాయంత్రం ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం రైట్ చెప్పడంతో ఆర్టీసీ బస్టాండ్లలో, బస్సుల్లో మహిళల సందడి నెలకొంది. ఆధార్ గుర్తింపు కార్డుతో మహిళలు బస్సులు ఎక్కుతుండగా వారికి ఆర్టీసీ కండక్టర్లు జీరో టిక్కెట్ జారీ చేస్తున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఆయా డిపోల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో బస్సుల్లో గమ్య స్థానాలకు చేరుతున్నారు. స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు తమకు ప్రభుత్వం ఇచ్చిన వరంలా భావిస్తున్నారు.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభంతో శుభాకార్యాలకు, సొంతూళ్లకు వెళ్లే వారు ఆనందోత్సాహాలతో ప్రయాణం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకానికి నారీమణులు నీరాజనాలు పలుకుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై మహిళలు సంబరాలు చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో మహిళలకు కీలకమైన ఉచిత ప్రయాణం అమలుతో వారు శభాష్ చంద్రన్న అంటూ పాలకులపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పథకాన్ని ప్రారంభించగా శనివారం సెలవు రోజు కావడంతో ఆర్టీసీ బస్సులు మహిళలతో కిటకిటలాడాయి. ఈ పథకానికి మహిళల నుంచి ఊహించనంతగా స్పందన కనిపిస్తోంది. సాధారణంగా బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య ఈ పథకంతో పెరుగుతుందని (మిగతా 6లో)

- గుంటూరు జిల్లాలో శుక్రవారం పథకాన్ని ప్రారం భించిన తొలి రోజు 4800 మంది మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకున్నా రని ఆర్టీసీ అధికారులు తెలిపారు.
- పల్నాడు జిల్లాలో శుక్రవారం పథకాన్ని ప్రారంభించిన తొలి మూడు గంటల్లోనే 5,293 మంది అతివలు ఉచిత ప్రయాణం ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకున్నారు. మహిళలు ప్రయాణించిన టిక్కెట్ల విలువ 2,00,900 అని ఆర్టీసీ జిల్లా రవాణా అధికారి అజితకుమారి తెలిపారు.
- బాపట్ల జిల్లాలో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అందుబాటులోకి రాగా 4,200 మంది మహిళలు జీరో టిక్కెట్ ద్వారా ప్రయాణం చేసినట్లు ఆర్టీసీ అధికారులు చెప్పారు. శనివారంతో కలుపుకుంటే ఈ సంఖ్య 24,000 వరకు ఉండొచ్చనే అంచనా వేశారు.

ఎంతో ఉపయోగం



నేను ఓ ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాను. రోజూ గుంటూరు వెళ్లి వస్తుంటాను. వచ్చే జీతంలో దాదాపు రూ.5000 బస్సు చార్జీలకే ఖర్చయ్యేవి. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం అందించడం ద్వారా ఆ డబ్బులు మిగిలినట్లే. నాలాంటి ఎంతోమందికి స్త్రీ శక్తి పథకం ద్వారా మేలు జరుగుతోంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఆనందంగా ఉంది. చంద్రబాబు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు.

- ఎం.మాధురి, రేపల్లె

చార్జీల భారం తగ్గింది



నా కూతురు గుంటూరులో ఉంటే ఈ రోజు వెళ్లి వస్తున్నాను. మామూలుగా అయితే వంద రూపాయలు ఖర్చయ్యేవి. ఇప్పుడు ఆ భారం తగ్గింది. ఇంతకుముందు అయినవాళ్లని చూడాలనిపించినా చార్జీల వల్ల కొంచెం వెనకాడాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ బాధ లేదు. ఇంతటి గొప్ప పథకం అమలు చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఉచిత ప్రయాణ అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

-మహబూబి, పర్చూరు

హే కృష్ణా ముకుందా.. మురారి

జిల్లాలో అట్టహాసంగా కృష్ణాష్టమి వేడుకలు



కొల్లూరులో శ్రీకృష్ణుని అలంకారంలో వేణుగోపాలస్వామి

హే కృష్ణా ముకుందా.. మురారి.. అంటూ జిల్లావ్యాప్తంగా శనివారం కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. విష్ణాలయాలు, కృష్ణ మందిరాలతో పాటు ఇస్కాన్ ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, పూజలు జరిగాయి. పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కృష్ణ నామంతో భక్తులు పులకరించారు. స్వామి వారి దర్శనాలకు భక్తులు పోటెత్తారు. పలు ప్రాంతాల్లో వివిధ సంస్థల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి-బాల గోకులం కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించారు. విద్యార్థుల కోలాట బృంద నృత్య పోటీలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన రాధా, కృష్ణులు, గోపికల నృత్య రూపకం ఆబాల గోపాలాన్ని ఆకట్టుకుంది. వాడవాడల్లో యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్దసంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. విద్యా సంస్థల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాధా గోవిందుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు.

-(కర్లపాలెం,కొల్లూరు - ఆంధ్రజ్యోతి)

క్రమేపీ తగ్గుతోన్న వరద ఉధృతి

❖ ఊపిరి పీల్చుకుంటున్న తీర ప్రాంతవాసులు



పెనుమూడి వద్ద బయటపడిన మెట్లు

రేపల్లె, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వరద ఉధృతి క్రమేపీ తగ్గడంతో తీరప్రాంతంలోని కరకట్ట వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వరద ఉధృతి తగ్గడంతో శనివారం పెనుమూడి వద్ద మెట్లు తేలడంతో ప్రమాదం నుంచి బయటపడ్డామని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ప్రతి ఏడాది కృష్ణానదికి వరద రావటం గృహాలన్నీ నీళ్ళల్లో కొట్టుకుపోయి లక్షలాదిరూపాయలు నష్టపోయామని ఈసారి కూటమిప్రభుత్వం రావటంతో అంచలంచెలుగా ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు నీరు వదలటంతో పెద్ద ప్రమాదం తప్పిందని తీరప్రాంత వాసులు తెలుపుతున్నారు. కరకట్ట వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు వరద ఉధృతి తగ్గటంతో ఊపిరిపీల్చుకున్నారు.

గౌతు లచ్చన్న సేవలు

చిరస్మరణీయం

❖ ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జీ గంగాధర్‌గౌడ్

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సర్దార్ గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయమని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్ తెలిపారు. బాపట్ల చీలురోడ్డు సెంటర్‌లోని గౌతు లచ్చన్న విగ్రహం వద్ద శనివారం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, నాయకులతో కలిసి గౌతు లచ్చన్న విగ్రహానికి జేసీ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతు, కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన లచ్చన్న సేవలు అపూర్వమన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక కష్టాలు పడి జైలు జీవితం గడిపిన ఆయన పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకమన్నారు. బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతికి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడని గుర్తుచేశారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన లచ్చన్న నిజాయితీ, ధైర్యం, త్యాగం ప్రతియువకుడికి ఆదర్శనీయమన్నారు. ఆర్డీవో పి.గ్లోరియా మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్ఫూర్తితో యువతరం సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, బీసీ సంక్షేమశాఖాదికారి శివలీల, డీపీవో ప్రభాకరరావు, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, సొసైటీ చైర్మన్ తాతా హరిశ్చంద్రప్రసాద్, టీడీపీ నాయకులు మందపాటి ఆంద్రేయ, గొలపల శ్రీనివాసరావు, కర్పూరపు రామారావు, తాతా చినబాబు, జీవీఎల్ మోహన్‌గౌడ్, మరీదు వెంకటేశ్వరరావు, పరిశా రామకోటేశ్వరరావు, మునేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గౌతు లచ్చన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్

- వందల్లో ప్లాట్లు.. పదుల సంఖ్యలో గృహాలు
- అద్దంకి పరిధిలో అధ్వానంగా జగనన్న కాలనీలు



నిలిచిపోయిన ఇళ్లలో పెరిగిన చిల్లచెట్లు, తీగ మొక్కలు

జగనన్న చిట్టడవులు



అద్దంకి బొమ్మనంపాడు రోడ్డులో చిల్లచెట్ల మధ్య ఉన్న లేఅవుట్

అద్దంకి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కాలనీలు కాదు.. ఊర్లు నిర్మిస్తున్నామని వైసీపీ పాలకులు ప్రకటించి ఆర్భాటంగా ప్రారంభించిన జగనన్న కాలనీలు ప్రస్తుతం చిట్టడవులను తలపిస్తున్నాయి. కనీస సౌకర్యాలు లేక.. పట్టణానికి సుదూరంగా ఉన్న కాలనీల్లో నివాసాలకు లబ్ధిదారులు ముందుకు రావడంలేదు. దీంతో కాలనీల్లోని ఇళ్లు మొండిగోడలకి పరిమితం కాగా ఎక్కువ ప్లాట్లు చిల్లచెట్లతో నిండిపోయాయి. నాడు ఆర్భాటంగా ప్రారంభించిన జగనన్న కాలనీలు నేడు లబ్ధిదారుల పాలిట శాపంగా మారాయి. అద్దంకి పట్టణంలో సుమారు 2 వేల మంది లబ్దిదారులకు మూడు ప్రాంతాల్లో జగనన్న లేఅవుట్లు ఏర్పాటు చేశారు. అందులో బొమ్మనంపాడు రోడ్డులోని లేఅవుట్ అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులకు కాసులు పంట కురిపించింది. పట్టణానికి సుమారు 4 కి.మీ దూరంలో ఎలాంటి రవాణా వసతి లేని రోడ్డులో లేఅవుట్ వేశారు. సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించగా ప్రస్తుతం నివాసం ఉంటున్న గృహాలు పట్టుమని పదుల సంఖ్యలోనే ఉన్నాయి. అత్యధిక శాతం గృహాలు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. కొన్ని ప్లాట్లలో పిల్లర్లకు తీగ మొక్కలు ఎగబాకి దర్శనమిస్తున్నాయి. విద్యుత్ సౌకర్యం మినహా ఎలాంటి వసతులు కల్పన జరగలేదు. బోర్లు వేసినా నీటి లభ్యత లేదు.

- దుకాణాల్లో నిండుకున్న నిల్వలు
- జీడీసీఎంఎస్, సొసైటీల్లో నామమాత్రం
- తెరుకుంటున్న పంటల రక్షణకు యూరియా అవసరం
- ఎకరాకు 20 కిలోలు చల్లాలంటున్న వ్యవసాయాధికారులు



రైతులకు..

యూరియా కష్టాలు

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): వర్షాలు, కాల్వలకు సాగునీటి విడుదలతో ముమ్మరంగా ఖరీఫ్ సాగు పనులు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేదు. యూరియా కొరతతో ఇప్పుడే రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. యూరియా డీలర్లు నామమాత్రంగా విక్రయాలు జరుపుతున్నారు. దుకాణదారులు యూరియా విక్రయించడం లేదు. దుకాణదారులు స్టాక్ తీసుకురావడంలేదు. కేవలం జీడీసీఎంఎస్ పాయింట్లు, సొసైటీలలో మాత్రం రైతుకు కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే ఇస్తున్నారు. అక్కడ కూడా నిల్వలు అరకొరగా ఉండటంతో రైతులకు కోరినట్లుగా యూరియా ఇవ్వడంలేదు. అదీ సిఫార్సుల మేరకు విక్రయాలు జరుగుతున్నాయి. కొరతను అవకాశంగా చేసుకున్న కొంతమంది బ్లాక్ మార్కెట్‌లో యూరియాను విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇటీవల కురిసిన భారీవర్షాలతో పొలాలన్నీ నీట మునిగాయి. జిల్లా వ్యాప్తంగా లక్ష హెక్టార్లలో పైర్లు ముంపునకు గురయ్యాయి. పొలాల్లో నీరు ఇప్పుడిప్పుడే బయటకెళ్లి పైరు బయటపడుతున్నది. ఈ సమయంలో పైరుకు ఎకరానికి 20 కిలోల యూరియా చల్లుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఆ విధంగా చేస్తేనే పైరు బాగుంటుంది. లేకుంటే దెబ్బ తినే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో తగినంత యూరియా అందక, ఉన్నది సరిపెట్టుకోలేక రైతుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వేరుశనగ, కంది, మినుము పంటలకు కూడా యూరియా అవసరం ఉంది. యూరియా అవసరమైన సమయంలో స్టాక్ రాకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యవసాయాధికారులు స్పందించి తగినంత ఇండెంట్ తెప్పించి ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. అప్పికట్ల సొసైటీకి 20, కంకటపాలెం సొసైటీకి 20, జమ్ములపాలెం సొసైటీకి 20మెట్రిక్‌టన్నులు, జీడీసీఎంఎస్ పాయింట్‌కు 20 మెట్రిక్‌టన్నులు చొప్పున ఇండెంట్ పెట్టినట్లు వ్యవసాయాధికారి కె.శారద తెలిపారు.



బాపట్ల జీడీసీ ఎంఎస్ పాయింట్ వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

అన్నదాత సుఖీభవకు మరో అవకాశం 6

తిరుగు **ప్రయాణానికి తిప్పలు**

- చెన్నై మార్గంలోని రైళ్ల మళ్లింపు
- 18, 19, 20 తేదీల్లో కాజీపేట, విజయవాడ మీదుగా డైవర్షన్
- సెలవులకు వచ్చి.. తిరుగు ప్రయాణానికి అవస్థలు

8

నాగార్జున కొండలో **పర్యాటకుల సందడి**

- లాంచీ స్టేషన్ ఆదాయం రూ.1,78,450



20 క్రస్ట్‌గేట్ల ద్వారా **నీటి విడుదల**

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఆహ్వానం

చిలకలూరిపేట, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్‌వీఎస్ సీవీఎస్ హైస్కూల్లో ఉన్న ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌లో టెన్త్, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నామ మాత్రపు ఫీజుతో సార్వత్రిక విద్యాపీఠం ద్వారా (ఏపీ ఓపెన్ స్కూల్) దూర విద్యను చదువుకోవచ్చునని, రెగ్యులర్ సర్టిఫికెట్‌తో సమానమైన ఈ విద్యను వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ నాటికి 14 ఏళ్ల వయస్సు నిండిన అభ్యర్థులు పదో తరగతిలో ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 94922 48937 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

అన్నదాత సుఖీభవకు మరో అవకాశం

గుంటూరు సిటీ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): వివిధ కారణాల వల్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ కాని వారికి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. అర్హత ఉండి కూడా పథకం వర్తించకపోతే అర్జీలు స్వీకరించేందుకు అవకాశం కల్పించింది. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులు తమ అర్జీలను అందించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 20 వ తేదీ వరకు అర్జీలు స్వీకరించేలా ప్రభుత్వం గ్రివెన్స్ మాడ్యూల్ అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. లబ్ధి చేకూరని రైతులు రైతు సేవా కేంద్రాలను వెంటనే సంప్రదించాలని డీ ఏ ఓ తెలిపారు.

ఆసుపత్రుల్లో..

ఆహార సరఫరాకు టెండర్ల ఆహ్వానం

గుంటూరు సిటీ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య చికిత్స నిమిత్తం వచ్చే వారికి, వైద్య సిబ్బంది కి ఆహారం సరఫరాకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి తెలిపారు. నరసరావుపేట (200పడకలు), సత్తెనపల్లి (100పడకలు), చిలకలూరిపేట(100 పడకలు), అమరావతి (30పడకలు), గురజాల (30పడకలు) ఆసుపత్రుల కోసం ఈ టెండర్ ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అర త కలిగిన వ్యక్తులు, సంస్థలు, స్వయం సహాయక సంఘాల నుంచి నిర్ణీత నమూనాలో సీల్డ్ టెండర్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. టెండర్ నమూనా ఫారం లోనే అన్ని వివరాలు ఉంటాయని, ఈ నెల 18వ నుంచి 23వ తేదీ వరకు టెండర్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ నెల 23న సాయంత్రం 5 గంటలకు జాయింట్ కలెక్టర్ సమక్షంలో టెండర్లు ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

● రూ.13 లక్షల సొత్తు రికవరీ

రొంపిచర్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో నామాల మీన అనే మహిళ ఇంట్లో ఏప్రిల్‌లో జరిగిన చోరీ ఘటనలో నిందితుడిని రొంపిచర్ల పోలీసులు శనివారం అదుపులో తీసుకున్నారు. గ్రామానికి చెందిన గాలం రాజేష్ అరెస్ట్ చేసి, సుమారు రూ రూ.13 లక్షల మేర సొమ్మును రికవరీ చేసినట్టు ఎస్‌ఐ మణికృష్ణ తెలిపారు. గాలం రాజేష్ వైసీపీ యువజన విభాగంలో పదవిని పొందాడు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానంతో అతన్ని అరెస్టు చేసి సొత్తును రికవరీ చేసినట్టు పేర్కొన్నారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరచనున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

పరిశీలనలో..తిరుమలకు ఉచిత బస్సు ప్రయాణం

● భక్తుల మనోభావాలను దెబ్బతీసిన గత పాలకులు
● అడగకుండా వరాలిచ్చే నాయకుడు సీఎం చంద్రబాబు
● ఎమ్మెల్సీ, టీటీడీ బోర్డు మెంబరు జంగా కృష్ణమూర్తి


మాట్లాడుతున్న జంగా కృష్ణమూర్తి తదితరులు

రెంటచింతల,ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): గత పాలకులు తిరుమల కొచ్చే భక్తుల మనోభావాలను కల్తీ ఆవు నెయ్యితో దారుణంగా దెబ్బతీసి అపవిత్రం చేశారని ఎమ్మెల్సీ టీటీడీ పాలక మండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి విమర్శించారు. కలియుగదైవమైన వేంకటేశ్వరస్వామి కళ్లు తెరవడంతో పాపాలు చేసిన వారంతా పాతాళ లోకానికి పోయారన్నారు. తిరుమల కొండపైకి మహిళా భక్తులకు ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విషయాన్ని పాలకవర్గం పరిశీలిస్తోందని ఆయన వెల్లడించారు. అడగకుండా వరాలిచ్చే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. శనివారం కృష్ణాష్టమిని పురస్కరించుకుని రెంటచింతలలోని శ్రీకృష్ణదేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో వేద పండితులు జంగా కృష్ణమూర్తికి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికి ఇచ్చిన హామికి కట్టుబడి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక సీఎం చంద్రబాబేనన్నారు. స్త్రీ శక్తి పథకంతో మహిళలు ఆనందబాష్పాలు రాలుస్తున్నారని తెలిపారు. ఆస్తి హక్కులో వాటా కల్పించి, ఆర్టీసీలో మహిళా కండక్టర్లకు 1996 అవకాశం కల్పించిందని అప్పటి సీఎం చంద్రబాబు, రవాణ మంత్రి దివంగత హరికృష్ణేనని జంగా గుర్తు చేశారు. ప్రజలందరి భాగస్వామ్యంతో సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నామన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను నభూతో నభవిష్యతి అనే రీతిలో నిర్వహించబోతున్నామన్నారు.దాదాపు పది వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా పీఏసీ+5ను త్వరలో అందుబాటులోకి తెస్తున్నామని ప్రీమియం బడ్జెట్ వెయిటింగ్ హాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏకీకృత పరిపాలన భవనాన్ని నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. సంక్షేమ నిధికి ఇచ్చిన రూ.6 కోట్లు మొత్తాన్ని ఉద్యోగులకు చెల్లించేందుకు బోర్డు నిర్ణయించిందన్నారు. ఆ సమావేశంలో సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ సుంకయ్య, నాగరాజు, ప్రభురాజు యాదవ్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సుమంత్‌రెడ్డి, నీలం మల్లయ్య పాల్గొన్నారు.

20 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల


20 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు


ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి

విజయపురిసౌత్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద కొనసాగుతూనే ఉంది. శనివారం శ్రీశైలం నుంచి 1,99,544 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు 20 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 587.40 అడుగులు ఉంది. ఇది 305.74 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 6006, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,516, 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,56,540 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2400, మొత్తం ఔట్‌ఫ్లో 1,94,462 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో శనివారం 40.44 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ఉలిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 1,86,722 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కుల నీరు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, ఆరు గేట్ల ద్వారా 1,79,587 క్యూసెక్కుల నీరు, మొత్తం 1,96,587 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి

తాడేపల్లి టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు ప్రధాన వాగుల నుంచి 2,46,884 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదు అయిందని ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా మొత్తం 50 గేట్లను 6 అడుగులు, 20 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు 2,44,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. తూర్పు డెల్టా కాల్వకు 2, 118, పశ్చిమ డెల్టాకు 516 క్యూసెక్కులు వదులుతుండగా గుంటూరు చానల్‌కు నీటి విడుదల నిలిపివేశారు. దిగువ ప్రాంతాల ప్రజలు, లంక భూముల రైతులు, మత్స్యకారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు నదిలోకి వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు.

హైకోర్టును ఆశ్రయించిన సీపీఎస్ ఉద్యోగులు

గుంటూరు సిటీ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి కోసం ఆంధ్రప్రదేశ్‌లోని సీపీఎస్ (కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం) ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్ కాంట్రీ బ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ బాజీ ఈ నెల 13న పిటీషన్ దాఖలు చేశారు. 2018 జూలై నుంచి రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులకు డీఏ, ఏపీజీఎల్‌ఐ, ఆర్జిత సెలవులు, పీఆర్ సీ బకాయి రూపేణా ప్రభుత్వం సుమారు రూ.6వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం హయాంలో బకాయిలు ఇవ్వకుండా, వాళ్ల దాచుకున్న సొమ్మును కూడా దారి మళ్లించారన్న ఆరోపణలు ఉన్నాయి. సీపీఎస్ ఉద్యోగులు రావాల్సిన బకాయిల కోసం గట్టిగా అడిగిన సందర్భంలో జీఓలు విడుదల చేసి వాటిని అమలు పరచలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత సొమ్మును విడుదల చేసినప్పటికీ సీపీఎస్ ఉద్యోగుల బకాయి మాత్రం జమ కాలేదు. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జీఓలు అమలు పరచేలా ఆదేశాలు ఇవ్వాలని ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు.

రైతుల అభ్యున్నతికి పాటుబడుతున్న ప్రభుత్వం

●జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు


హరిబాబునాయుడిని సత్కరిస్తున్న అధికారులు, కూటమి శ్రేణులు

తెనాలిరూరల్, ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): వ్యవసాయాన్ని దండుగ కాదు పండుగ చేస్తామన్న గత వైసీపీ ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితికి అన్నదాతలను దిగజార్చిందని జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆది నుంచి రైతులకు అవసరమైన అన్ని పనిముట్లు, సాగు సాయం అందిస్తూ అండగా నిలుస్తుందని చెప్పారు. శనివారం మండలంలోని కొలకలూరు, నందివెలుగు గ్రామాల్లో రైతులతో హరిబాబునాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. దెబ్బతిన్న పైర్లలో రైతాంగం తిరిగి సాగు పనులు చేపట్టేందుకు.. సన్నద్ధం కావాలన్నారు. ఆయా గ్రామాల్లోని గోడౌన్‌లను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఏరువులను అందుబాటులో ఉంచామని చెప్పారు. తొలుత గ్రామానికి వచ్చిన హరిబాబు నాయుడికి కూటమి శ్రేణులు స్వాగతం పలికి దుశాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ కో ఆపరేటీవ్ ఆఫీసర్ రామారావు, బిజినెస్ మేనేజర్ శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదుపుతప్పి..కాల్వలోకి దూసుకెళ్లి


కాల్వలో పడిన వాహనం

కర్లపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కర్లపాలెం గణపవరం రోడ్డులో వాహనం శనివారం అదుపుతప్పింది. పాతూరు వంతెన వద్ద మహీంద్ర థార్ వాహనం ఇసుక చానల్‌లోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగ లేదు. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేనందున తరుచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

దొంగతనం కేసులో జైలు శిక్ష

కొల్లూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ అమర్‌వర్ధన్ శనివారం తెలిపారు. గత జనవరి 16న మండల పరిధిలోని చిలుమూరులో కృష్ణానది ఒడ్డున ఉన్న కనకదుర్గమ్మ తల్లి, లక్ష్మీతిరుపతమ్మ తల్లి ఆలయాల్లో అమ్మవారి నగలు, హుండీలోని నగదు చోరీకి గురయ్యాయి. ఆలయ పూజారి కేశవరావు గుడి వద్దకు రాగా తాళాలు పగలగొట్టి ఉండటం గుర్తించి ఆలయ ధర్మకర్త యార్లగడ్డ సుబ్బారావుకు సమాచారం ఇచ్చారు. ఆయన చోరీ విషయంపై కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్‌ఐ జి.ఏడుకొండలు కేసు నమోదు చేసి, చోరీకి పాల్పడిన నిందితుడు మోపిదేవి మణికంఠ అలియాస్ పొట్టిని అరెస్టు చేశారు. చోరీ చేసిన నగలను అమ్ముకోగా వచ్చిన రూ.50 వేలు నగదును స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరిచారు. సీనియర్ ఏపీపీ పరిశపోగు సునీల్‌కుమార్ ప్రాసిక్యూషన్ చేయగా కోర్టు కానిస్టేబుల్ మాధవరావు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టడంతో.. నేరం రుజువైంది. దీంతో తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ ముద్దాయికి ఏడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

● ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు


పల్లా శ్రీనివాసరావును సత్కరిస్తున్న టీడీపీ నేతలు

తాడేపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఎవరైతే ధర్మాన్ని అనుసరిస్తారో వారు నిజంగా శ్రీకృష్ణ పరమాత్మ అనుగ్రహాన్ని పొందుతారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం తాడేపల్లి మెయిన్ రోడ్డులోని శ్రీకృష్ణ మందిరంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాడేపల్లి మందిరంలో దర్శనం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మం కోసం ఆలోచించాలని, ధర్మంలో మానవత్వం న్యాయం ఉందన్నారు. అనంతరం జీయర్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులుతో కలిసి శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సుమారు 6వేల మంది అన్నదానంలో పాల్గొన్నారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, దానబోయిన సుందరరావుయాదవ్, ఏపీ టూరిజం డిపార్టుమెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, అసెంబ్లీ చీఫ్ మార్షల్ గణేష్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఉంటే విజయాలు సాధ్యం

● హాస్టల్లో జర్మన్ లాంగ్వేజ్ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్
● హాజరైన సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి నాయక్


మాట్లాడుతున్నఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): విజన్ ఉంటే విద్యార్థులు విజయాలు సాధించవచ్చని, ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి నాయక్ అన్నారు. స్థానిక కోడిగుడ్డు సత్రంలోని ఎస్సీ ఇంటి గ్రేటెడ్ హాస్టల్లో శనివారం జర్మన్ భాషా తరగతులు ప్రారంభించారు. కార్యక్రమానికి మేయర్ కోవెలమూడి నాని, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రధానమని, సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సూచించారు. కోడిగుడ్డు సత్రంలో ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో 400 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం ఉందన్నారు. జర్మన్ లాంగ్వేజ్ శిక్షణకు 42 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వీరిలో ఒకరిని విదేశాలకు పంపించేందుకు పీ-4 కార్యక్రమం ద్వారా తాను దత్తత తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణం 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయడంతో పారంభమైందని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి సంబంధించిన ఫైల్‌ను సీఎం చంద్రబాబు వద్దకు తీసుకొని వెళ్లానని తెలిపారు. రూ.1.80 కోట్ల నిధులు విడుదల చేయడంతో హాస్టల్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీల, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణి, డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య, స్కిల్ కమ్యూనికేషన్ ఈడీ మనోహర్ పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

స్త్రీశక్తికి.. సలాం

(5వ పేజీ తరువాయి)

ఊహించిన ప్రభుత్వం అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసింది. దీంతో జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంతరాలు లేకుండా మహిళల ఉచిత ప్రయాణం సాఫీగా జరిగింది. పథకాన్ని ప్రారంభించిన రెండో రోజు శనివారం ఉదయం నుంచే బస్టాండ్లలో మహిళల సందడి కనిపించింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అత్యధికంగా మహిళా ప్రయాణికులు కనిపించారు. వివాహ శుభాకార్యాల కోసమని కొందరు, సెలవులతో పుట్టింటికి వెళుతున్నామని మరికొందరు, రోజువారీ పనులకు వెళ్తున్నామని ఇంకొందరు మహిళలు జీరో ఫేర్ టిక్కెట్ తీసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. వరుసగా మూడు రోజులు సెలవులు రోజులు కావడంతో సోమవారం నుంచి బస్సుల్లో మహిళల రద్దీ పెరుగుతుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. ఇందుకు తగ్గట్టుగా ముందస్తు చర్యలు చేపట్టనుంది. ఈ పథకం అమలు చేయడం వల్ల నెలకు రూ.2,000 నుంచి 2,500 వరకు మిగిలినట్లేనని చిరు ఉద్యోగులు, వివిధ పనుల కోసం ప్రయాణాలు చేసే మహిళలు తెలిపారు. ఈ మిగుల మొత్తాలను తాము ఇతర కుటుంబ అవసరాలకు వినియోగించుకునే అవకాశం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వల్ల భద్రత కూడా ఎక్కువగా ఉంటుందని మహిళలు చెబుతున్నారు. స్త్రీశక్తితో ఆర్టీసీలో ప్రయాణించే మహిళల సంఖ్య 20 నుంచి 30 శాతం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఉచిత ప్రయాణానికి ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



భోగిరి శివాజీ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

శివాజీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ తెన్నేటి

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : స్టూవర్టుపురం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు, గిరిజన నేత భోగిరి రామారావు కుమారుడు భోగిరి శివాజీ ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని శనివారం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పరామర్శించారు. శివాజీ మృతి తీరని లోటు అన్నారు. పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భోగిరి రామారావు, పృధ్వీరాజ్, కర్రెద్దుల సురేష్ తదితరులు ఉన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

● డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి

పిట్టలవానిపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అమలు చేయటంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసి సూపర్‌సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయ్యిందని పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా మహాశక్తి, స్త్రీశక్తి, మహిళలకు ఉచితబస్సు ప్రయాణ పథకం అమలు చేయటం ఎంతో ఆనందదాయకమన్నారు. మండలంలోని సంగుపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ చిత్రపటాలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా మిఠాయిలను పంచిపెట్టారు. డాక్టర్ గ్లోరియానేట్ ఉచిత బస్సు టిక్కెట్టు తీసుకొని ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నరేంద్రవర్మ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి తదితరులు

ఆదర్శణీయుడు వాజ్‌పేయి

● బీజేపీ సీనియర్ నాయకుడు బి.బాబునాగేంద్ర

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని, భారతరత్న దివంగత ఏబీ వాజ్‌పేయి చిరస్మరణీయులని బీజేపీ సీనియర్ నాయకుడు బి.బాబునాగేంద్ర అన్నారు. వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బాబునాగేంద్ర మాట్లాడుతూ స్వర్ణ చతుర్భుజి పథకం ద్వారా దేశంలో అనేక జాతీయరహదార్లను అనేక రాష్ట్రాలకు కలుపుతూ నిర్మించారన్నారు. జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి భారతదేశ అణుశక్తి ప్రపంచానికి తెలియజేశారన్నారు. ఓబీసీ అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఒక్క ఓటుతో అధికారాన్ని కోల్పోయామని తెలిసినా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవటానికి తప్పు చేయకుండా తృణప్రాయంగా వదిలేసిన ఘనత వాజ్‌పేయికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడి రమేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కొత్రా రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు బ్రహ్మాండం బాలనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జి కొండారెడ్డి అనీల్‌కుమార్, మణియాదవ్, గుండ్రెడ్డి శ్రీహరి, తడికమల్ల ప్రసాద్, గుగ్గిలం శ్రీను, ముప్పల శ్రీనివాసులు, భావన్నారాయణ, సూర్యనారాయణ, బిల్లూరి భావన్నారాయణ, భార్గవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని వాజ్‌పేయి పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న బీజేపీ నాయకులు

వర్షాలకు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి : సీపీఎం

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో గంగయ్య మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వేలాది ఎకరాల్లోని వరి పైరు దెబ్బతిందన్నారు. వెంటనే జిల్లా అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు. వెంటనే కాల్వలలో తూటికాడ, గుర్రపుడెక్క తొలిగించాలన్నారు. అదేవిధంగా నల్లబర్లి పొగాకు కొనుగోలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొద్దిమందివే కొనుగోలు చేయటం సరికాదన్నారు. జిల్లా వ్యాప్తంగా మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులతో పేదప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై నిఘా ఉంచి పేదలను దోపిడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పి.కృష్ణమోహన్, సీహెచ్ మజుందార్, ఎం.వసంతరావు, ఎన్.బాబురావు, సీహెచ్ మణిలాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య

క్లాసులు పెట్టిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సెలవురోజుల్లో క్లాసులు పెట్టిన ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జె.నికిత్, వై.లోకేష్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికి నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు పెట్టి పిల్లలను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీనిపై కలెక్టర్, ఇంటర్మీడియట్ అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని లేనిచో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, చైతన్య, సంజయ్, సురేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జె.నికిత్, వై.లోకేష్ తదితరులు

గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం



సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న టీడీపీ, బీసీ నాయకులు

రేపల్లె, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : అతి చిన్న వయసులోనే మహాత్మాగాంధీ పిలుపునందుకుని దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిని వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గౌతులచ్చన్న 116వ జయంతి సందర్భంగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు మేకా రామకృష్ణ, టీడీపీ నాయకులు జీవీ నాగేశ్వరరావు, గుర్రం మురహరి, మోర్ల అంజయ్య, కూచిపూడి మోహన్‌రావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, వెలుగోటి ధర్మారావు, శొంఠి శ్రీనివాసరావు, కేసన నరసింహ, ఆకురాతి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

● బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని చీలురోడ్డు సెంటర్‌లో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీనవర్గాల నాయకులు ఉప్పాల మురళి గౌడ్, బీసీ సంఘాల నాయకులు, జైగౌడ ఉద్యమం నాయకులతో కలిసి గౌతు లచ్చన్న విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమానికి జైగౌడ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు కార్తీక్‌గౌడ్, ఉప్పాల కృష్ణమూర్తిగౌడ్, మోర్ల సముద్రాలగౌడ్, ఎం.నతానీయేలు, కాగిత కోటేశ్వరరావు, లీలా తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ గౌతులచ్చన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘ నాయకుడు మురళిగౌడ్ తదితరులు

● చెరుకుపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సర్దార్ గౌతులచ్చన్న జయంతి సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లచ్చన్న బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కేజీపీ శ్రీనివాసన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బలిజేపల్లిలో గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సుధాకర్

● వేమూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : బలహీనవర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతులచ్చన్న అని టీడీపీ జిల్లా ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి దొప్పలపూడి సుధాకర్ అన్నారు. మండలంలోని బలిజేపల్లిలో శనివారం గౌతులచ్చన్న జయంతి ఘనంగా నిర్వహించారు. దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవాన్ని పొందిన వ్యక్తి లచ్చన్న అని అన్నారు. అనంతరం లచ్చన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిజాంపట్నం సత్యనారాయణ, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, నల్లూరు బుజ్జిబాబు, గడ్డిబోయిన రాజా తదితరులు పాల్గొన్నారు.

● భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలు మార్కెట్ యార్డులో గౌడ సంఘం ఆధ్వర్యంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి గుంటూరు జిల్లా గౌడ సంఘ మాజీ అధ్యక్షుడు సుబ్బరామయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు వాకా శేషుబాబు పాల్గొని లచ్చన్న చేసిన సేవలను కొనియాడారు. మండల గౌడ సంఘం అధ్యక్షుడు అనగాని ఏడుకొండలు, కార్యదర్శి ఆరేపల్లి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యరగళ్ల సాంబయ్య, గుర్రం నాని, మోర్ల సత్యనారాయణ, శొంఠి సుబ్బారావు, చెన్ను నాగమల్లేశ్వరరావు, కేసన రామస్వామి తదితరులు పాల్గొన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు పరిశా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెదపులివర్రు గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● పిట్టలవానిపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన పిట్టలవానిపాలెం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం సర్దార్ గౌతులచ్చన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దండు లక్ష్మీనరసింహరాజు (ఇంజనీరు) ముఖ్యఅతిథిగా పాల్గొని సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అదేవిధంగా గ్రంథాలయాధికారి మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ 35 సంవత్సరాలపాటు చట్టసభలలో నీతి, నిజాయితీగా పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవూరి వెంకటేశ్వరరావు, చిన కోటేశ్వరరెడ్డి, వీరంకి మణికంఠ, దేశాని కిరణ్ సాయి పాల్గొని గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, గౌతు లచ్చన్న అభిమానులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ

బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సూర్యలంకరోడ్డులో ఉన్న శ్రీసువర్చల సమేత ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు దాతలు పెద్ద ఎత్తున ముందుకొచ్చి విరాళాలు అందజేస్తున్నారు. మన ఊరు-మనగుడి కార్యక్రమం ద్వారా కమిటీ సభ్యులకు దాతలు విరాళాలిచ్చి నిర్మాణ పనులకు సహకరిస్తున్నారు. శీలం సుబ్బారావు, పద్మజ రూ.1,11,116, తూనుగుంట్ల భాస్కరరావు, నాగలక్ష్మిలు రూ.25,116 విరాళాలను శనివారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాపినేని ప్రసాద్, పూసపాటి శ్రీకాంత్, శీలం సుబ్బారావు, శ్రీలం శ్రీనివాసరావు, కోట బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణ పనులకు విరాళం అందజేసిన వారికి రశీదులిస్తున్న కమిటీ సభ్యులు



బాపట్లలో మూసివేసిన ఉప్పరపాలెం రైల్వేగేటు

ఉప్పరపాలెం రైల్వేగేటు మూసివేత

బాపట్ల ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఉప్పరపాలెం రైల్వేగేటును అధికారులు మూసివేశారు. రైల్వేలైన్ మరమ్మతుల నిమిత్తం వారం రోజులపాటు గేటును మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరమ్మతులు పూర్తి అయ్యేవరకు జమ్ములపాలెం ఆర్‌వోబి మీదగా రాకపోకలు కొనసాగించాల్సి ఉంది.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త జీలుగు రాజశేఖర్, టీడీపీ సీనియర్ నాయకుడు జంపని నాంచారయ్య కుమారుడు వెంకటేష్ అనారోగ్య సమస్యలతో కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు ఇరువురి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు దినకరబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో కృష్ణాష్టమి వేడుకలు



జంపనిలో గ్రామోత్సవం

వేమూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధి గ్రామాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. వేమూరులోని వేణుకేశవ, వేణుగోపాల, చావలిలోని వేణుగోపాల, పెరవలి కేశవ మాధవ, జంపని చెన్నకేశవాలయంలో వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. జంపని గ్రామంలో యాదవ సంఘాల వారు కృష్ణుని విగ్రహాలకు పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవం జరిపారు. కోలాట భజనల, మేళతాళాలు, బాణాసంచాల నడుమ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాములపాటి వారి వంశస్థులు చెన్నకేశవాలయంలో వార్షిక ఉత్సవం జరపగా, ఈ సందర్భంగా ఉత్సవమూర్తుల తో ఆలయ ఉత్సవాన్ని కూడా నిర్వహించారు. గ్రామంలోని రామ మందిరాలలో భక్తులు కృష్ణాష్టమి వేడుకలు జరిపారు.



ముత్తాయపాలెంలో ఉట్టికొట్టేందుకు ఉన్న యువత, చిన్నారులు

● బాపట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముత్తాయపాలెం గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టి ఊరేగింపు, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉట్టికొట్టేందుకు యువత ఆసక్తి చూపించారు. అదేవిధంగా పట్టణంలోని దర్శిపెదమస్తాన్‌నగర్, రైలుపేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు నిర్వహించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు.

● పిట్టలవానిపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జిఎన్‌పాలెం సంగుపాలెం పంచాయతీలోని కురప్పపాలెం, అల్లూరు గ్రామంలోని యాదవపాలెం, మంతెనవారిపాలెంలోని యాదవపాలెం గ్రామాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా శ్రీకృష్ణ దేవాలయాలలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలలో ఉట్టికొట్టే కార్యక్రమంలో మహిళలు, యువత, గ్రామస్తులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



జిఎన్‌పాలెం గ్రామ పంచాయతీలోని యాదవపాలెంలో ఉట్టికొడుతున్న యువకులు, చిన్నారులు

● కొల్లూరు, భట్టిప్రోలు ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణుని జన్మాష్టమి పురస్కరించుకుని శనివారం కొల్లూరులోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి భజన సంకీర్తనలు చేసిన అనంతరం కోలాటం, మంగళవాయిద్యాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. క్రాప రవికుమార్, వనజాక్షి పాల్గొనగా కార్మూరు రాఘవయ్య భజన సమాజం ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శించారు.

● కర్లపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు పలువురు గోపికల వేషం కొంతమంది కృష్ణుడి వేషాలు వేసి అలరించారు. పాఠశాల ప్రాంగణంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను చైర్మన్ ఉదయచంద్రరావు, ఎండీ సాయిమహేంద్రబాబు, డైరెక్టర్‌లు ఆంజనేయప్రసాద్, చాంధినీలు పర్యవేక్షించారు. చిన్నారులు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను అలరించాయి. అలాగే మండలంలోని పలుగ్రామాలలో శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని తుమ్మలపల్లి, పెదగొల్లపాలెం, నక్కలవారిపాలెం, నల్లమోతువారిపాలెం, పేరలి, కర్లపాలెం, యాజలి తదితర గ్రామాలలో ఆలయాల కమిటీ నిర్వాహకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమాలను నిర్వహించి గులామ్‌లు చల్లుకున్నారు.



లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

వేమూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వేమూరు, కోడిపర్రు గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 4 లక్షల 94 వేల 91 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా శనివారం అందజేశారు. వేమూరుకి చెందిన కొండమూది కరుణాకరరావు రూ.2.50 లక్షలు, పిల్లి ఆంజనేయప్రసాద్ రూ.1,08,368లు, వేమూరు శరాబంది రూ.65,641, దుర్గం గోపిచంద్ రూ.50,700, కోడిపర్రు గ్రామానికి చెందిన గోవతోటి జ్యోతి రూ.19,382 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, ఘంటా స్వాతి, గవిని లక్ష్మీదుర్గ పాల్గొన్నారు.

దమ్ముచక్రాలతో రోడ్లపై తిరుగుతున్న ట్రాక్టర్లు

● ధ్వంసమవుతున్న రహదారులు

రేపల్లె, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రహదారులపై తిరగవద్దని అధికారులు పలుమార్లు తెలిపినా రైతులు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. మండలంలోని అరవపల్లి ఆర్ అండ్ బీ రహదారిపై దమ్ముచక్రాలతో ట్రాక్టర్‌లు తిరగటంతో రహదారులన్నీ గుంతలమయంగా మారుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నియంత్రించాల్సిన అధికారులు దృష్టిసారించకపోవటంతో రైతులు యథేచ్చగా ట్రాక్టర్లతో రోడ్లపై తిరుగుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రహదారులు అభివృద్ధి చేయటంతో రేపల్లె, తుమ్మల వెళ్ళే ప్రధాన రహదారిలో దమ్ముచక్రాల ట్రాక్టర్లు ఇష్టానుసారంగా తిరుగుతున్నాయి. దీంతో వేసిన రోడ్లు పాడవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి దమ్ముచక్రాల ట్రాక్టర్లను రహదారులపై తిరగకుండా నియంత్రించాలని కోరుతున్నారు.



అరవపల్లి ఆర్ అండ్ బీ రోడ్డుపై దమ్ముచక్రాలతో తిరుగుతున్న ట్రాక్టర్

మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు

పిట్టలవానిపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు మెయిన్ సెంటర్‌లో శనివారం చందోలు ఎస్‌ఐ ఎం.వెంకటశివకుమార్ ఆధ్వర్యంలో నోటెన్షన్ కార్యక్రమంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎస్సై వెంకటశివకుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ యొక్క బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దుఅని వారికి తెలిపారు. మత్తుపదార్థాలు సేవించిన, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చందోలు ట్రైనీ పి.ఎస్సై డి.రాజ్యలక్ష్మీ, పోలీసుస్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్‌లో...




చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మానవహారం

చెరుకుపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : గంజాయి నిర్మూలన లక్ష్యంగా శనివారం చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లతో మానవహారం ఏర్పరిచి గంజాయి సేవనంపై ఎన్ని దుష్ఫలితాలు ఉంటాయో ఎస్‌ఐ టి.అనిల్‌కుమార్ వారికి వివరించి చెప్పారు. గంజాయి సేవిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. అందరూ కూడా ఈ వ్యసనానికి దూరంగా ఉండాలన్నారు.

ముంపులో వరి పొలాలు

● కాల్వలో పెరిగిన నీటి ప్రవాహం

● నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం



ముంపులో ఉన్న వరి నాట్లు

అమృతలూరు, ఆగస్టు 16 (ఆంధ్ర జ్యోతి) : అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరి నాట్లు నీటి మునిగి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయితే పుండు మీద కారం చల్లిన సామెత లాగా సాగు కాల్వకు నీటి విడుదల జరగడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. కురిసిన భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వరి నాట్లు నీట మునిగాయి. దీంతో రైతులు నీటిని బయటకు పంపేందుకు నానాపాట్లు పడుతున్నారు. ఇంతలో కాల్వల్లో నీటి ప్రవాహం పెరగడంతో తూముల ద్వారా బయటకు వెళ్లిన నీరు మరలా పంట పొలాల్లో చేరడంతో నాటు తిరిగి మునిగిందని రైతులు చెబుతున్నారు. చెప్పా పెట్టకుండా నీటిని విడుదల చేయడంతోనే నీటి ప్రవాహం పెరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని వాపోతున్నారు. ముంపులో ఉన్న వరి నాటు బయట పడక ముందే కాల్వల్లో నీటి ప్రవాహం పెరగడంతో వేసిన నాటు బయట పడేందుకు మరికొన్ని రోజులు ఉండాల్సి వస్తుందని, దీంతో తమ నాటు దెబ్బతింటుందని రైతులు చెబుతున్నారు. కూచిపూడి సెక్షన్ అధికారిణికి ఫోన్ చేస్తే అసలు స్పందించడం లేదని, రైతులు ఏమైనా సమస్యలపై మాట్లాడుతుంటే విసుక్కుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. కాల్వల పర్యవేక్షణపై క్షేత్ర స్థాయిలో ఈ అధికారికి అను భవం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఒక పక్క ముంపు నుండి వరి నాట్లు బయటపడక ముందే కృష్ణా పశ్చిమ డెల్టా తూర్పు కాల్వకు నీటి విడుదల జరగడం పట్ల ఏమిటి అని రైతులు ప్రశ్ని స్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరించడం తగదని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.

ఆట్ల బ్రహ్మానందరెడ్డికి ఘన నివాళి

కర్లపాలెం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం పంచాయతీ ఎంపీ రాజుపాలేనికి చెందిన మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆట్లబ్రహ్మానందరెడ్డి 5వ వర్ధంతి కర్లపాలెం సెంటర్‌లో శనివారం నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మానందరెడ్డి విగ్రహానికి కేర్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు మోపర్తి జాన్, మాజీ సర్పంచ్ బన్నారావూరి శ్రీనివాసరావు, పిట్ల వసంతరెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆట్ల కోటిరెడ్డి, దండు పెద నాగరాజు, అజీంఖాన్, తాజుద్దీన్, అగ్గిరాముడు పాల్గొన్నారు.



పర్యావరణ హితం.. ప్రతిరూపం

● 19 అడుగుల మట్టి గణనాథుని విగ్రహం

గుంటూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): గణాధిపతి.. సకల దేవతల సమాహారం. పర్యావరణ హితం. చవితి వేడుకలకు ఆదర్శం ఈ 19 అడుగుల మట్టి గణనాథుడు. విశేషంగా ఆకట్టుకుంటున్న లంబోధరుడి విగ్రహాన్ని చూడగానే ఎవరైనా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసింది అనుకుంటారు. వేడుకలకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్న ఉత్సవ కమిటీలు.. మనసు పెడితే ఇలాంటి ప్రకృతి ప్రతిమలను కొలుదీర్చవచ్చు. చూడటానికి రెండు కళ్లు సరిపోని.. ఈ మట్టి గణపతి విగ్రహాన్ని పర్యావరణ హితంగా హైదరాబాదులో తయారు చేయించామని వాసవి యూత్ అధ్యక్షుడు తూనుగుంట్ల నాగేశ్వరరావు తెలిపారు. ఏటుకూరు రోడ్డులోని కార్యాలయంలో ఈ నెల 27 నుంచి సెప్టెంబరు 6వ తేదీ వరకు నిర్వహించనున్న గణపతి మహోత్సవాల బ్రోచర్లను విడుదల చేశారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఎదుట గణపతి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆటంకాల మధ్య ఆడేదెలా?

● నిరుపయోగంగా తెనాలి ఇండోర్ స్టేడియం ● ప్రైవేట్ పరం.. క్రీడా విహీనం
● ఆదాయానికే పరిమితమైన శాప్ ● వర్షమొస్తే..మైదానం తటాకమే..



మోకాలి లోతు నీటితో నిండిన మైదానం

తెనాలి క్రైం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : తెనాలిలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియం పాలకుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారుతోంది. 2013లో రూ.1.50 కోట్లతో నిర్మించిన స్టేడియాన్ని అప్పటి స్పీకర్, నేటి మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. 2017లో మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టేడియం చుట్టూ ప్రహరీ నిర్మించడంతో పాటు వాకింగ్ ట్రాక్, గ్రౌండ్ మెరక వంటి పనులను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ రూ.2 కోట్లతో పూర్తి చేయించారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వాకింగ్ ట్రాక్ లైటింగ్, బిల్డింగ్‌పై హాలు నిర్మాణం, క్రీడాకారుల కోసం 4 రూములు, మున్సిపాలిటీ సహకారంతో అవుట్ డోర్ వెయిట్ లిఫ్టింగ్ పరికరాలు అందించారు. ఈ స్టేడియం ఎందరో జాతీయ స్థాయి క్రీడాకారులను అందించడంతో పాటు పట్టణ ప్రజల ఆదరణ పొందింది. ప్రతిరోజు వివిధ క్రీడల్లో 150 మంది క్రీడాకారులతో పాటు 200 మందికి పైగా వాకర్స్ స్టేడియంను వినియోగించుకుంటున్నారు.

ప్రైవేట్ పరం.. శాపం

అయితే గత ప్రభుత్వం ఈ స్టేడియం ప్రైవేట్ పరం చేయడంతో దాని ఆలనా పాలనా కరువైంది. కోర్టుల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. గ్రౌండ్ పూర్తి స్థాయిలో మెరక వేయకపోవడంతో వర్షం వస్తే రోజుల తరబడి మోకాలి లోతు నీరు నిల్వ ఉండిపోతున్నాయి. ప్రస్తుతం హ్యాండ్‌బాల్, వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌లు, ఒక నైట్ వాచ్‌మెన్ అందుబాటులో ఉన్నారు. రూ.10 లక్షల వ్యయంతో చేపట్టే బాస్కట్‌బాల్ కోర్టు అసంపూర్తిగా మిగిలింది. గతంలో ఇక్కడ వాలీబాల్ కోచ్ అందుబాటులో ఉండేవారు. అతను బదిలీ కావడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఏపీ (శాప్) గతలో ఈ స్టేడియంను నెలకు లక్షల రూపాయల వంతున మూడు సంవత్సరాలకు లీజుకు ఇచ్చింది. లీజు ద్వారా శాప్ రూ.40 లక్షల మేర లాభపడింది. ప్రస్తుతం స్టేడియం నిర్వహణకు శాప్ పైసా కూడా విదిలించడం లేదు. దీనితో ఈ ఇండోర్ స్టేడియం అనాథగా మారింది. కనీసం క్రీడా పరికరాల కొనుగోలు, గ్రౌండ్ మరమ్మతులకు గతంలో శాప్ పొందిన రూ.40 లక్షలలో సగం సొమ్ము కేటాయించినా స్టేడియం మెరుగు పడుతుందని ఇక్కడి క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ఇండోర్ స్టేడియం



సౌకర్యంగా లేని వాకింగ్ ట్రాక్



చెరువును తలపిస్తున్న కోర్టుల భాగం

ఆటగాళ్లకు చేయూత..

ఆటగాళ్లకు చేయూత నివ్వాలని పట్టణానికి చెందిన పలువురు దాతలు గతంలో ఇక్కడ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి కావాల్సిన ఉచిత వసతి, భోజనం, ప్రత్యేక శిక్షణ ఇప్పించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించడానికి తర్ఫీదు సొంత ఖర్చులతో ఇప్పించారు. ఎందరో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులకు తెనాలి పుట్టినిల్లు. ప్రోత్సాహం కరువు కావడంతో అలనాటి కీర్తి మసకబారుతోంది. అగ్గి పెట్టెలాంటి భవంతులు, ఇరుకు ఇరుకు గదుల్లో పాఠాలు చెబుతున్న అనేక ప్రైవేట్ పాఠశాలలో పిల్లలకు ఆటవిడుపు కరువైంది. వ్యాయామ విద్యకు దూరమవుతున్న బాల్యం రాను రాను మానసికంగా, శారీరకంగా దుర్భరమవుతుంది. వాటిని దృష్టిలో ఉంచుకుని అంకిత భావం కలిగిన పాలకులు నిద్రాణ స్థితికి చేరిన తెనాలి ఇండోర్ స్టేడియానికి పునరుజ్జీవం కల్పించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేలా కృషి చేయాలని ఈ ప్రాంత క్రీడాకారులు కోరుతున్నారు.

తిరుగు ప్రయాణానికి తిప్పలు



ఏపీఎస్ఆర్‌టీసీ వెబ్‌సైట్‌లో చెన్నైకి టిక్కెట్లన్ని బుకింగ్ అయిపోయినట్లుగా డిస్‌ప్లే



ఓ ప్రైవేటు ట్రావెల్స్ సంస్థ స్లీపర్‌క్లాస్ టిక్కెట్ రూ. 6 వేలకు పైగా చేసిన బుకింగ్ లేఅవుట్

● చెన్నై మార్గంలోని రైళ్ల మళ్లింపు
● 18, 19, 20 తేదీల్లో కాజీపేట, విజయవాడ మీదుగా డైవర్షన్
● సెలవులకు వచ్చి.. ప్రయాణికుల అవస్థలు

గుంటూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నిత్యం చెన్నైకి గుంటూరు/న్యూగుంటూరు మీదగా ప్రయాణించే రైళ్లను చుండూరు వద్ద మూడో రైలు మార్గం పనుల కారణంగా రైల్వే శాఖ దారి మళ్లించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 18, 19, 20 తేదీల్లో గుంటూరు నుంచి చెన్నై సెంట్రల్‌కి టిక్కెట్ బుకింగ్ చేసుకోవడానికి ఎవరైనా ప్రయత్నిస్తే నో ట్రైన్ ఫౌండ్ అనే సందేశం ఐఆర్‌సీటీసీలో ప్రత్యక్షమవుతోంది. చెన్నై, జనశతాబ్ది, సర్కారు ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నప్పటికీ ఇదేమిటని ఆశ్చర్యపోతున్నారు. తీరా వాకబు చేస్తే ఈ మూడు రైళ్లను కాజీపేట, విజయవాడ, తెనాలి మార్గంలో దారి మళ్లించారని తెలిసి మథనపడుతున్నారు. చెన్నైకి ఏపీఎస్ఆర్‌టీసీ కేవలం ఒకే ఒక్క సూపర్ లగ్జరీ బస్సుని నడుపుతోంది. ప్రైవేటు ట్రావెల్స్ 22 సర్వీసులు ఉన్నప్పటికీ టిక్కెట్ చార్జీ రూ. 2,500 నుంచి రూ. 3,500 వరకు ఉండటంతో బెంబేలెత్తిపోతున్నారు.

సెలవు దినాల్లో వచ్చి..

12604 చర్లపల్లి - చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ నిత్యం నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి మీదగా ప్రయాణిస్తుంది. ఈ రైలు ఎంతో అనువుగా ఉంటుంది. రాత్రి వేళ బోర్డింగ్ చేస్తే మరుసటి రోజు వేకువజామునకు చెన్నై సెంట్రల్‌కు చేరుకొంటుంది. ఇందులో టిక్కెట్లు లభించకపోతే ప్రత్యామ్నాయంగా జనశతాబ్ది, సర్కారు, కాత్రా, లక్నో రైళ్ల కోసం చూస్తారు. ఈ రైళ్లను గుంటూరుకు రాకుండా మూడు రోజుల పాటు దారి మళ్లించారు. దీంతో ఈ నెల 15, 16, 17 సెలవుదినాల కోసం గుంటూరుకు వచ్చిన వారంతా తిరుగు ప్రయాణం కావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం విజయవాడ/తెనాలి వెళ్లి రైలు ఎక్కుదామన్నా ఆదివారం వరకు జనరల్ కోటాతో సహా తత్కాల్, ప్రీమియం తత్కాల కోటా టిక్కెట్లు బుకింగ్ అయిపోయాయి.

రెగ్యులర్, స్పెషల్ బస్సుల్లో టిక్కెట్లు సోల్డ్ అవుట్

చెన్నైకి ఆదివారం డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులర్‌తో పాటు గుంటూరు డిపో-1 నుంచి ఒకటి, డిపో-2 నుంచి రెండు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారు. అవి ఇప్పటికే సోల్డ్ అవుట్ అయిపోయాయి. అలానే విజయవాడలో బయలుదేరి ఆటోనగర్ మీదగా వెళ్లిపోయే నాలుగు బస్సులు కూడా బుకింగ్ అయిపోయాయి. ప్రైవేటు ట్రావెల్స్‌లో స్లీపర్ బెర్తులు కొన్ని రూ. 6,199గా నిర్ణయించారు. కొన్ని బస్సుల్లో బెర్తులు ఖాళీలున్నా వాటి చార్జీలు చూస్తే కళ్లు తిరగాల్సిందే. ఈ నేపథ్యంలో ఆర్‌టీసీ మరికొన్ని స్పెషల్స్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చూడండి ఒకసారి చంద్ర వంక



గుర్రపు డెక్కతో చంద్రవంక నది

● మాచర్లకు పొంచి ఉన్న వరద ముప్పు
● గుర్రపుడెక్క, ముళ్ల కంపతో నీటి ప్రవాహానికి ఆటంకం
● నీరు కనిపించనంతగా కప్పేసిన వైనం
● ఆక్రమణలతో కోల్పోయిన రూపురేఖలు

మాచర్లటౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణం గుండా ప్రవహించే చంద్ర వంక ముళ్ల చెట్లతో, గుర్రపుడెక్కలో నిండిపోయింది. దీంతో వరద ప్రవాహానికి ఆటంకంగా మారింది. గత అనుభవాల దృష్ట్యా మాచర్ల పట్టణానికి వరద ముప్పు పొంచి ఉంది. ఏళ్ల తరబడి చంద్రవంక నది ఆధునికీకరణ నోచుకోకపోవడం వల్ల వర్షాకాలంలో వరద ప్రవాహం ముంచెత్తి పట్టణ ప్రజలపై విరుచుకుపడుతోంది. దీంతో తీవ్ర ఆస్తినష్టం జరిగిన ఘటనలు చాలా ఉన్నాయి. 1964లో వరద ప్రవాహానికి.. ప్రాణ, ఆస్థి నష్టం, మూగజీవాలు కోల్పోయిన ఘటన ఇప్పటికీ ఎవరూ మరిచిపోలేదు. ఆ తదుపరి 2016, 2018, 2023లో వరద ప్రవాహానికి పట్టణంలో ఆస్తినష్టం బాగా జరిగింది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరంతా చంద్రవంక నదికి చేరి మాచర్ల పట్టణం గుండానే ఎత్తిపోతలకు చేరాల్సి ఉంది. ఈ తరుణంలో వరద ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా ఉంటే పట్టణానికి నష్టం జరగకుండా ఉంటుంది.

రూపురేఖలు కోల్పోయిన చంద్రవంక

కాల క్రమంలో చంద్రవంక ఆక్రమణలకు గురై రూపురేఖలను కోల్పోయింది. నదికి ఇరువైపులా ఇటుకబట్టీలు, నివాసాలు, కల్వర్టులు, లోచప్టాలు, బ్రిడ్జిలు వంటివి ఏర్పాటు చేయడం వల్ల సహజత్వం కోల్పోయి వరద ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. దీనికితోడు ఇరువైపులా బండ్స్ సరిగా లేకపోవడం వల్ల వర్షాకాలంలో వరద వచ్చినప్పుడు పట్టణ ప్రజలు బిక్కుబిక్కుమనాల్సిన పరిస్థితి నెలకొంది. వెల్దుర్తి మండలంలో పట్లవీడు చెరువు, బ్రహ్మనాయుడు చెరువు, బోదలవీడు చెరువు, దుర్గి మండలం ఆత్మకూరు చెరువు నిండిన తరువాత అకస్మాత్తుగా గండి పడితే ఆ వరద నీరంతా చంద్రవంక ద్వారా మాచర్ల పట్టణం గుండా ఎత్తిపోతల ద్వారా కృష్ణానదికి చేరాల్సి ఉంటుంది. ఈ తరుణంలో వరద ఉధృతి పెరిగి పట్టణంపై విరుచుకుపడ్డ సంఘటనలు గత అనుభవాలు ఎన్నో ఉన్నాయి. చంద్రవంక నది పరివాహక ప్రాంతంలో ముళ్ల పొదలను, గుర్రపుడెక్కను తొలగించి బండ్స్‌ను పునరుద్ధరిస్తే వరద ముప్పు నుంచి బయటపడవచ్చు.



వరద ప్రవాహానికి అడ్డుగా ముళ్ల కంప, గుర్రపుడెక్క

నాగార్జునకొండలో పర్యాటకుల సందడి



నాగార్జున కొండను సందర్శించి వస్తున్న పర్యాటకులు

● లాంచీ స్టేషన్ ఆదాయం రూ.1,78,450

విజయపురిసౌత్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం వస్తుండడంతో సాగర్‌కు శనివారం పర్యాటకుల తాకిడి పెరిగింది. నాగార్జున కొండకు పర్యాటకులు భారీగా తరలివచ్చారు. కేరింతలు కొడుతూ లాంచీలలో నాగార్జున కొండకు వెళ్లారు. కొండలోని మ్యూజియంలో గల బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టికుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం వీక్షించారు. అలాగే అనుపులోని యాంపీ థియేటర్, అశ్వమేధ యజ్ఞశాల, శ్రీరంగనాథస్వామి దేవాలయం, అనంతరం 60 అడుగుల ఎత్తునుంచి జాలువారే ఎత్తిపోతల జలపాతం అందాలను తిలకించారు. లాంచీల ద్వారా పర్యాటక శాఖకు రూ. 1,78,450 ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

బాలికా విద్యకు భరోసా

● అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు
● కేజీబీవీల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

సత్తెనపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బాలికల విద్య కోసం ఏర్పాటు చేసిన కేజీబీవీలను వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. జూనియర్ కళాశాల స్థాయికి.. అప్‌గ్రేడ్ చేసినా వసతులను మాత్రం పట్టించు కోలేదు. నాడు - నేడులో భాగంగా నిధులు కేటాయించిన బిల్లులు చెల్లించక పోవటంతో పనులు నిలిచి పోయాయి. తాజాగా వాటిని పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. కేజీబీవీల్లో డార్మెంటరీతో పాటు అదనపు భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తోంది. జిల్లాలో ఉన్న 24 కేజీబీవీలు ఉన్నాయి. వాటిలోని సగానికిపైగా అదనపు భవనాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాల నిర్మాణాలు.. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. మిగతా కేజీబీవీల్లో వచ్చే విద్యా సంవత్సరంలో అదనపు గదులతో పాటు డార్మిటరీలు ఏర్పాటు చేయనున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించి విద్యార్థినులకు వసతి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా అధికారులు పనులు ప్రారంభించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. ఒక్కో తరగతిలో సగటున 40 సీట్ల వరకు ఉంటాయి. అన్ని కేజీబీవీల్లో అడ్మిషన్‌లు జరిగాయి. ప్రతి కేజీబీవీలో ఆరు డార్మిటరీ గదులు, రెండేసి మరుగు దొడ్ల బ్లాక్‌లు నిర్మించనున్నారు. ప్రధానంగా విద్యార్థినిలకు వసతి సమస్య లేకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యం. ఇతర మౌలిక సదుపాయలు కూడా కల్పించనుంది. ఎంపిక చేసిన కేజీబీవీల్లో రూ.18.5 లక్షల వ్యయంతో కంప్యూటర్ ల్యాబ్, రూ.23.10 లక్షలతో గ్రంథాలయం, రూ.18.05 లక్షలతో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ గది నిర్మించనున్నారు. చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయించనున్నారు. దీని వల్ల బాలికల విద్యకు మరింత భరోసా లభించనుంది.



కేజీబీవీలో చదువుతున్న బాలికలు

అనారోగ్య కేంద్రం

● ప్రారంభం కాకముందే నీరు కారుతున్న భవనం
● గత ప్రభుత్వంలో గుత్తేదారు నిర్వాకం
● ప్రత్తిపాడు సీహెచ్‌సీలో చినుకుపడితే చిత్తడి

ప్రత్తిపాడు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం.. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని చందంలా తయారైంది. హస్పిల్ భవన నిర్మాణం పూర్తయినా.. ప్రారంభానికి నోచుకోలేదు. కానీ, చినుకు పడితే నీరు కారుతూ వైద్యశాల చిత్తడిగా మారుతోంది. గత ప్రభుత్వంలో ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం జరిగింది. నిధులు విడుదల చేయక పోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే ఆపేశాడు. కొద్ది పాటి వర్షానికే బిల్డింగ్ జాయింట్స్ నుంచి నీరు విపరీతంగా వైద్యశాలలోకి వస్తోంది. పైన సింగిల్ స్లేర్ ఉన్నప్పటికీ లోపల గదిలోనికి విపరీతంగా నీరు కారుతోంది. కొత్త బిల్డింగ్‌తోపాటు పాత బిల్డింగ్‌లోనూ నీరు కారుతుండటంతో కొంత వరకు బకెట్లు పెట్టి నీరు పడుతున్నారు. ఎక్సరే రూమ్‌తో పాటు మరి కొన్ని రూమ్‌లు నీటితో నిండి పోతున్నాయి. దీంతో అటు వైద్య సిబ్బందితో పాటు వచ్చే రోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా కొత్త బిల్డింగ్‌లో కొన్ని లోపలి గది గోడల నుంచి చెమ్మ దిగుతూ లేబరేటరీ గదిలోనికి వస్తున్నాయి. దీనిపై ఇప్పటికే వైద్య సిబ్బంది అనేక మార్లు ఫిర్యాదులు చేసినా ఉపయోగం లేకుండా పోయింది.



ఆరోగ్య కేంద్రంలో జాయింట్స్ వద్ద కారుతున్న నీరు



లేబరేటరీ రూమ్ గోడ నుండి వస్తున్న చెమ్మ



ఎక్సరే గదిలోపలికి చేరిన వర్షపు నీరు



జాయింట్స్ వద్ద నీరు కారుతున్న దృశ్యం

అవీ..ఇవీ..

రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

- పాత రోడ్డును తవ్వుతున్న యంత్రాలు
- రూ.1.70 కోట్ల నిధులు మంజూరు



రోడ్డు పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బల్లికురవ-కొణిదెన మార్టూరు అర్‌అండ్‌బీ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కొణిదెన నుంచి మార్టూరు వరకు పూర్తిస్థాయిలో రోడ్డు దెబ్బతినడంతో గోతులతో ప్రజలు తీవ్ర అవస్థ పడుతున్నారు. దీంతో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాబార్డు ద్వారా రూ.1.70 కోట్ల నిధులను మంజురు చేయించారు. పనులను దక్కించుకొన్న కాంట్రాక్టర్ రోడ్డు దెబ్బతిన్న చోట పూర్తిగా పాత రోడ్డును తవ్వి మరలా రోడ్డు వేసేందుకు పనులు ప్రారంభించారు. ఈ రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ లేకపోవటంతో ఎదురుగా వాహనాలు వస్తే తప్పించుకొనే వీలు లేకుండా పోయింది. తారు రోడ్డు వేసిన అనంతరం అంచులను కూడా అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ రోడ్డు పూర్తిగా అభివృద్ధి పరిస్తే పలు గ్రామాల ప్రజలకు జాతీయ రహదారిపైకి వెళ్లే సౌకర్యం కలుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. 10 కిలోమీటర్ల రోడ్డు ఉండగా అందులో కొంతభాగం ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నారని చిన్న చిన్న గోతులు ఉన్న రోడ్డుపై కూడా ఒక లేయర్ తారు వేస్తే పూర్తిగా రోడ్డుపై గోతులు ఉండవని ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డుకు నిధులు మంజురు చేయించిన మంత్రికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

- నివాళులర్పించిన ఎమ్మెల్యే, ప్రముఖులు



లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసేవలోనే జీవితం గడిపి దేశవ్యాప్తంగా సర్దార్ బిరుదాంకితులుగా నిలిచిన గౌతు లచ్చన్న చిరస్మరణీయులని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సర్దార్ జయంతి వేడుకలకు మున్సిపల్ చైర్మన్ సాంబశివరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత సాన్నిహిత్యంతో మెలిగి బలహీన వర్గాలలో ఉండి కూడా బలమైన నాయకులుగా గుర్తింపు సాధించారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా ఉండి పోరాటాలు సాగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సూరగాని లక్ష్మీ, టీడీపీ నాయకులు నరసింహారావు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు : సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతిని శనివారం మండలంలోని కోలలపూడి గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్‌లో గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, సూరగాని గంగారావు, తాతా హనుమంతరావు, కృష్ణయ్య, యడవల్లి వీరనారాయణ, సాంబయ్య, కోటయ్య పాల్గొన్నారు.

సేవలతోనే సంపూర్ణ ఆనందం

దేశాయిపేట(చీరాల), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మానవతా ధృక్పధంతో నిర్వహించే సేవలతోనే సంపూర్ణ ఆనందమని ఎమ్మెల్యే కొండయ్య చెప్పారు. శనివారం వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురంలో అనాథాశ్రమం 30వ వార్షికోత్సవం, ఆదరింపు సత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపకులు మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావులను అభినందించారు. గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పారిశుధ్య నిర్వాహకులకు నిత్యావసరాలు అందజేశారు.

మెరిట్‌తోనే ప్రైవేటు సంస్థలకు మనుగడ

ప్రైయివేట్ విద్యా సంస్థలకు మెరిట్‌తోనే మనుగడ అని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో అపుస్మ52వ వార్షికోత్సవం వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల భవితవ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తల్లికివందనం అందించి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రతినిధులు థాంక్యూ సిఎం ఫ్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ జనార్ధనరావు, హ్యాండ్‌లూమ్ చైర్మన్ హేమలత, నాసిక వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మెచ్చిన 'స్త్రీశక్తి' పథకం

- ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న వనితలు
- ఆర్థికభారం తగ్గుతుందంటూ హర్షం



ఇంకొల్లులో స్త్రీశక్తి ఉచిత బస్సును ప్రారంభించిన నేతలు

ఇంకొల్లు, ఆగస్టు 16,(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణంతో అతివల మొముల్లో ఆనందం కనిపిస్తోంది. ఆగస్టు 15న సిఎం చంద్రబాబు నాయుడు స్త్రీశక్తి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించగా రెండవరోజు 16న ఉచితంగా బస్సులో ప్రయాణించిన మహిళలు సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుతో పాటు కూటమి నేతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బస్సులో ప్రయాణం పూర్తిగా ఉచితం అని తెలుసుకున్న వృద్ధ మహిళలు అవాక్క య్యారు. ఈ పథకం మహిళలకు ఎంతో మేలు చేస్తోందని ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

చిరువ్యాపారం చేసుకునే మహిళలు, విద్యార్థినులకు, వృద్ధులకు, వివిధ రంగాలలో ఉన్న మహిళకు ఈ స్త్రీశక్తి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో పాటు ఆర్థికంగా ఊతం ఇస్తుందని భావిస్తున్నారు. దీంతో ఎన్నడూ లేని విధంగా శనివారం ఇంకొల్లు బస్టాండు మహిళా ప్రయాణికులతో కళకళలాడుతూ కనిపించింది.

మందుల ఖర్చులకు ఉపయోగపడ్డాయి



గుంటూరు హాస్పిటల్‌కు వెళ్లి చూపించుకునేందుకు ఉచిత బస్సు చాలా ఉపయో గంగా ఉంది. గతంలో రూ. 500 నుండి 600 ప్రయాణపు ఖర్చులు అయ్యేవి. ప్రస్తుతం ఈ పథకంతో ఆ డబ్బులు మిగిలాయి. వాటిని మందులకు వినియోగించుకొనే అవకాశం దక్కింది.

దార్ల మరియమ్మ, వృద్ధురాలు

పాపను చూసిరావడానికి ఉపయుక్తం



మా పాప దూరప్రాంతంలో చదువుకుంటోంది. గతంలో రెండు నెలలకు ఒకసారి పిల్లలను చూసేందుకు వెళ్లే వాళ్లం. స్త్రీశక్తి పథకంతో వీలున్నప్పుడు వెళ్లివచ్చే సౌకర్యం ఉంది. ఈ పథకం ఎంతో ఉపయోగంగా ఉంది.మిగిలిన ఈ డబ్బులు కుటుంబ అవసరాలకు వాడుకునే వెసులుబాటు వచ్చింది.

అనంతు గాయత్రి, గృహిణి

విద్యార్థులకు ఉపయోగకరం



నేను నూజివీడులో ట్రిపుల్‌ఐటీలో చదువుతున్నాను. గతంలో నూజివీడు వెళ్లి తిరిగి రావాలంటే రూ.700 వరకు బస్సు చార్జీలు ఖర్చు పెట్టాల్సి ఉండేది. ప్రస్తుతం ఈ పథకంతో దూరప్రాంతంలో చదువుకునే పేద విద్యార్థినులు మరింత ప్రయోజనం చేకూరుతోంది.

జె.లక్ష్మీహర్షిత ట్రిపుల్‌టీ విద్యార్థిని

ధైర్యంగా వ్యాపారం చేసుకుంటున్నా..



మాది చీరాల దగ్గరలో పాపాయపాలెం. నిత్యం చీరాలలో పండ్లు కొనుగోలు చేసుకొని ఇంకొల్లు చుట్టుపక్కల గ్రామాలలో అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాను. రోజు ప్రయాణపు ఖర్చులు రూ.150 వరకు అవుతాయి. చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణంతో నిత్యం రూ.150 అదనంగా మిగులుతాయి.

నక్కల వెంకటేశ్వరమ్మ, పండ్ల వ్యాపారి

వందమందికి పైగా ప్రయాణించారు



చీరాల డిపో బస్సు బాపట్ల నుండి అద్దంకి వరకు శనివారం ఒక్క ట్రిప్పు నడపగా సుమారు వంద మందికి పైగా మహిళలు ఉచితంగా స్త్రీశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

బాబు, ఆర్టీసీ బస్సు కండక్టర్

పిల్లల దగ్గరకు వెళ్లేందుకు బాగుంది

అట్టహాసంగా షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

- ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో పోటీలు
- హోరాహోరీ తలపడుతున్న క్రీడాకారులు



తలపడుతున్న క్రీడాకారులు

పర్చూరు, అగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పర్చూరులోని ఎన్టీఆర్ క్రీడాస్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన మెన్స్ డబుల్ షటిల్ టోర్నమెంట్ పోటీలు శనివారం అట్టహాసం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బ్యాట్మింటన్ అసోషియేషన్ ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు, జిల్లా కార్యదర్శి పావులూరి విజయకృష్ణ హాజరయ్యారు. వివిధ గ్రామాల నుండి 43 జట్ల క్రీడాకారులు పోటీలో తలపడ్డారు. పోటీలు ప్రారంభించిన అనంతరం విజయకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కోట్లు వెచ్చించి ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను నిర్మించడం హర్షణీయ మన్నారు. మానసిన ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదం పడతాయన్నారు. అనంతరం ఆయన్ను అదనపు ప్రభుత్వ న్యాయవాది కొల్లా నరేంద్ర కుమార్, పోటీల నిర్వహకులు తంగెళ్ల మల్లికార్జునరావులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజమూరి రాంబాబు, చెరుకూరి చింపయ్య, రామోజీ వెంకట రవికుమార్, పఠాన్ బాజీ తదితరులు పాల్గొన్నారు. పోటీలను తిలకించేందుకు పెద్దఎత్తున క్రీడాకారులు, క్రీడాభిమానులు తరలి రావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు.

శాస్త్రోక్తంగా వీరభద్రుని ప్రతిష్ఠా మహోత్సవాలు



విశేష పూజలు చేస్తున్న భక్తులు, రుత్వికుల బృందం

పంగులూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పంగులూరులో శనివారం చిలుకూరి వారి వంశదేవర భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు, హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేముల శ్రీహరి రుత్వికుల బృందం ఆధ్వర్యంలో శనివారం ఉదయం అనుస్టానములు, నిత్యార్చనలు, ఆవాహన, దేవతాహోమములు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో మేళతాళాలతో ఖడ్గవీరంగ ప్రదర్శనలతో దేవతా మూర్తుల ఊరేగింపు, ధాన్యాదివాసము చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో చిలుకూరి వంశస్తులు సతీసమేతంగా పాల్గొన్నారు.

నేడు యంత్ర, విగ్రహ ప్రతిష్ఠలు

పంగులూరులో నూతనంగా నిర్మించిన ఆలయంలో చిలుకూరివారి వంశదేవర భద్రకాళీసమేత వీరభద్ర స్వామి విగ్రహప్రతిష్ఠా మహోత్స వం ఆదివారం ఉదయం 10:20 గంటలకు నిర్వహించనున్నారు. అనంతరం శాంతిహోమం, పూర్ణా హుతి, శాంతికళ్యాణం నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసింది.

ఏబీసీపై శ్లాబు దశలో వంతెన నిర్మాణం

నెలాఖరుకు నీటిని విడుదల చేసేలా ఏర్పాట్లు



శ్లాబు దశలో ఉన్న వంతెన నిర్మాణ పనులు

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపల్లి సమీపంలోని అద్దంకి బ్రాంచ్ కాలువపై నిర్మాణంలో ఉన్న వంతెన పనులు శ్లాబు దశకు చేరాయి. శిథిలావస్థకు చేరిన ఏబీసీ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను మంజురు చేసింది. ఈ నిధులతో ఏబీసీ కాలువపై 20 రోజుల నుంచి పనులు కొనసాగుతున్నాయి. వంతెన పనుల జరుగుతున్న నేపథ్యంలో ఏబీసీ కాలువకు నీటి విడుదల కూడా నిలిపివేశారు. నాలుగు రోజుల నుంచి వంతెనపై శ్లాబు వేసేందుకు ఇనుము పరిచే పనులు శరవేగంగా చేపడుతున్నారు. మరో వారం రోజుల్లో వంతెన శ్లాబు పూర్తి చేసి ఈ మాసాంతానికి కాలువలకు నీటిని విడుదల చేసేలా అధికారులు పనులు చేయిస్తున్నారు. పనులు అయ్యాక డైవర్షన్‌ను తొలగించి నీటిని యథావిధిగా విడుదల చేసి రాకపోకలు మాత్రం కొమ్మినేనివారిపాలెం మీదుగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నారు.

పురాతన వ్యవసాయ పద్ధతులతో రైతులకు మేలు

పందిళ్లపల్లి(చీరాల), ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పురాతన వ్యవసాయ పద్ధతులలో రైతులు పంట సాగు చేయడం భూమికి, రైతులకు శ్రేయస్కరమని ప్రిపేర్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అన్నారు. శనివారం వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పురాతన పద్ధతులుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈక్రమంలో చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాలకు సంబంధించిన 35 మంది రైతులను వలంటీరులుగా నియమించి అవగాహనలు కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వీ.రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, రవిచంద్ర, ఆషా, హెబ్సిబా, మెర్సీ మంజుల, రాజకుమారి, స్వాతి, మయూరి, భవానీ, దేవమణి, రైతులు పాల్గొన్నారు.

దేవదాయశాఖ భూమిగా నమోదుతో ఇక్కట్లు

- నిలిచిన రిజిస్ట్రేషన్లు
- మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు

అద్దంకి, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): పూర్వ కాలం నుంచి అన్నిరకాల అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న స్థలాల రిజిస్ట్రేషన్లు గత నాలుగైదు నెలలుగా నిలిచిపోవడంతో అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉత్తర అద్దంకి రెవెన్యూ పరిధిలోని 1038 సర్వే నంబరులో మొత్తం 73.24 సెంట్ల భూమి ఉంది. అందులో 4-49 ఎకరాల భూమి దేవాదాయ శాఖ కు చెందినది కాగా, మిగిలిన 68-75 ఎకరాల భూమిలో నివాసగృహాలు, ఖాళీ స్థలాలు ఉన్నాయి. గ్రామ కంఠంగా ఉండడంతో తరతరాలుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అయితే గత మూడు, నాలుగు నెలల నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. అధికారులను సంప్రదించగా 1038 సర్వేనంబరులో దేవాదాయశాఖ భూమి ఉండడంతో ఆ సర్వేనంబరులో మొత్తం రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిపివేసినట్లు చెప్పడంతో ఆ పరిధిలోని కాకానిపాలెం, భవానిసెంటర్, దూదేకులపాలెం తదితర ప్రాంత ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ ద్వారా కూడా తెలియజేసినట్లు తెలిపారు. శుక్రవారం రా త్రి అద్దంకి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టిసి స్థానికులు ఈ విషయాన్ని తీసుకు పోయారు. దీంతో వెంటనే రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. కొనుగోలు, అమ్మకాలు నిలిచిపోవడంతో నగదు అత్యవసరమైన కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు.

ఊరచెరువులో ఆక్రమణలు తొలగించండి

- ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

అద్దంకి,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో అంతర్భాగంగా ఉన్న ఊరచెరువులో ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు దామావారిపాలెం రైతులు తెలిపారు. ఉత్తర అద్దంకి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబరు 95లో 121.50 ఎకరాల ఊరచెరువు ఉంది. అయితే చెరువులో కొంత భాగం ఆక్రమించి ఇళ్లు భవనాల నిర్మాణం చేపట్టారు. దీంతో చెరువులో ప్రస్తుతం సగం భాగం మాత్రమే మిగిలింది. ఆయా ప్రాంతాల నుంచి వెలువడే మురుగు నీరు మొత్తం చెరువు లో కలుస్తోంది. దీంతో చెరువునీరు కలుషితం అవుతుంది. చెరువుకు వచ్చే వాగులు కూడా ఆక్రమణకు గురికావడంతో వర్షాలు పడ్డ సమయంలో కూడా చెరువుకు నీరు చేరడం లేదు. ఈ క్రమంలో దామావారిపాలేనికి చెందిన పలువురు రైతులు కోర్టును ఆ శ్రయించారు. దీంతో ఆక్రమణలు తొలగించమని 2024లో హైకోర్టు లో ఉత్తర్వులు వచ్చాయి. అయితే ఆ క్రమణల తొలగింపుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంతో రైతులు హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేశారు. దీంతో ఈ కేసును విచారించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధిరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి రవి చీమలపాటి లు ఈ నెల 6న ఊరచెరవులో తీర్పు వెల్లడించారు. ఆ క్రమణలు తొలగింపు చేయాలని తీర్పు నిచ్చినట్లు రైతులు తెలిపారు. అధికారులు వెంటనే ఆక్రమణలు తొలగింపునకు చర్యలు చేపట్టాలని రైతులు కోరతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీచరణ్‌ను వివరణ కోరగా హైకోర్టు తీర్పు వచ్చినట్లు సమాచారం అందిందని, అయితే ఇంకా ఉత్తర్వులు అందలేదని, ఉత్తర్వులు అందిన వెంటనే ఆక్రమణల తొలగింపునకు ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామన్నారు.

పాఠశాలకు పోడియం బల్ల బహూకరణ



పాఠశాలలో ఏర్పాటు చేసిన పోడియం

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపల్లి ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు చింతల సుబ్బారావు సమావేశాల నిర్వహణకు ఉపయోగించే పోడియం బల్లను శనివారం బహూకరించారు. రూ. 30 వేల విలువైన బల్లను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాలకు తాను చదివిన పాఠశాలకు ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతల రామారావు, ప్రదానోపాధ్యాయులు ఉదయబాస్కర్ తదతరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాల అందజేత

వితరణ చాటిన పూర్వవిద్యార్థులు



పూర్వ విద్యార్థులు బహూకరించిన బీరువాలు

పంగులూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తాము చదువుకున్న పాఠశాలకు రూ.2 లక్షల విలువైన పది బీరువాలను బహూకరించి, చందలూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు దాతృత్వం చాటారు. పాఠశాల పూర్వవిద్యార్థులు.1990-95 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు జూన్‌మాసంలో పాఠశాలలో సమావేశమయ్యారు. చదువుకున్న పాఠశాలకు తమవంతు సహకారం అందిచాలని సంకల్పించారు. పాఠశాలకు ఏమి అవసరమో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అందరి భాగస్వామ్యంతో రెండులక్షల విలువైన ర్యాక్‌లతో కూడిన పది బీరువాలను పూర్వవిద్యార్థి చిలుకూరి లక్ష్మీకాంతయ్య తన సహమిత్రులతో కలసి వాటిని స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలకు బీరువాలను సమకూర్చిన పూర్వవిద్యార్థులకు ఎస్ఎంసీ గొట్టిపాటి హరికృష్ణ, హెచ్‌ఎం.గిరిజ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

తోటవారి సత్రం పునర్నిర్మాణానికి నిధులు మంజూరు



మార్కింగ్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఈవో, స్థానిక నేతలు

చినగంజాం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : చినగంజాంలోని తోట వారి సత్రం పునర్నిర్మాణానికి దేవదాయశాఖ రూ.5 లక్షలను మంజూరు చేసినట్లు దేవదాయ శాఖ ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. తోటవారిసత్రం స్థలంలో నూతనంగా రెండు గదులను నిర్మించేందుకు శనివారం మార్కింగ్ ఇచ్చారు. గ్రామంలో 1953వ సంవత్సరం లో తోటవారిసత్రాన్ని నిర్మించారని, ఇటీవల కాలంలో సత్రం శిథిలావస్థకు చేరడంతో తొలగించినట్లు ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలోని అన్ని వర్గాల వారు ఉపయోగించుకునేందుకు వీలుగా ఓపెన్ కల్యాణ మండపం నిర్మించనున్నట్లు తెలిపారు. రెండు గదులు నిర్మించేందుకు గుంటూరు ఎండోమెంట్ విభాగం డీఈ, ఏఈలు మార్కింగ్ ఇచ్చినట్లు తెలిపారు. దేవదాయ శాఖలో ఉన్న తోటవారి సత్రం నిధులు రూ.5 లక్షలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీ.జయరావు, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, వలివేటి వెంకటరామానుజం, గంటా వెంకటనారాయణ , షేక్ ఖాదర్‌బాష, షేక్ నబీషా, షేక్ అన్వర్‌భాష, బెల్లంకొండ రమేష్‌బాబు, కోట శివరామకృష్ణ, గంటా నరసింహారావు, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

జెండా చెట్టు అరుగు అభివృద్ధి



జెండాచెట్టు అరుగు

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వైదన గ్రామంలో ప్రజలకు జెండా చెట్టు అరుగు ల్యాండ్ మార్కుగా ఉంది. రావిచెట్టు కింద ఉన్న ఈ అరగు అధ్వానంగా ఉండగా, గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కుమారుడు టీడీపీ యువనేత పోగుల కృష్ణ తన సొంత నిధులతో అభివృద్ధి పరిచాడు. గ్రానైట్ రాయితో అరుగును పునర్నిర్మించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్టుకింద ప్రజలు కూర్చొని చర్చించుకుంటూ ఉంటారు.వేసవి కాలంలో అయితే జెండా చెట్టు కింద పదుల సంఖ్యలో ప్రజలు కుర్చోని వేసవి నుంచి సేదతీరుతుంటారు.

'ఉచిత బస్సు' హామీని నెరవేర్చిన ప్రభుత్వం

బల్లికురవ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం చేసే హామీని ఇచ్చి మాట నిలబెట్టుకోందని ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వియెగం చేసుకోవాలని టీడీపీ నేతలు కోరారు. శనివారం మండలంలోని కొమ్మినేనివారిపాలెం మీదుగా ప్రయాణం చేసే రెండు అర్టీసీ బస్సులకు టీడీపీ నేతలు ఆరటి తోరణాలను కట్టి బస్సులకు పూలు వేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని వారు ప్రారంభించారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్న క్యాంటీన్లు, అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్లకు మర్మత్తులు వంటి హామీలను అమలు చేసిందని ప్రజలు అందరు సంతోషంగా ఉన్నారని వైసీపీ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొమ్మాలపాటి రామారావు, సభ్యులు దివ్వే రాధాకృష్ణ, నేతలు ఏల్చూరి శ్రీనివసారావు, కొమ్మినేని బాబురావు తదితరులు ఉన్నారు.